# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

ఆదివారం | 13 జూలై 2025 | పేజీలు 8


## బస్సు నడిపిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి!



- నల్గొండ బస్ స్టేషన్‌లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు
- బస్సు నడిపి అందరినీ ఉత్సాహపరిచిన మంత్రి
- బస్సులో కూర్చున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వయంగా బస్సు నడిపారు. ఈరోజు నల్గొండ బస్ స్టేషన్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు

-2 లో

## నల్సర్ విశ్వవిద్యాలయంలో... 22వ స్నాతకోత్సవం






సీఎం రేవంత్‌రెడ్డికి పూలబోకె అందజేస్తున్న జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను..

- ముఖ్య అతిథిగా భారత ప్రధాన న్యాయ మూర్తి భూషణ్ రామకృష్ణ..
- గౌరవ అతిథులుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్ నర్సింహ హాజరయ్యారు..

-2లో

- మేడ్చల్ జిల్లా షామీర్‌పేట్ నల్సార్ యూనివర్సిటీలో స్నాతకోత్సవం వేడుకలు..
- తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ ఛాన్సలర్ హాజరు..
- సీఎం రేవంత్‌రెడ్డికి పూల బోకెతో ఆహ్వానం పలికిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను..
- అదనపు కలెక్టర్‌లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి..
- ముఖ్య అతిథులు, ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టభద్రులకు పట్టాలు అందజేత...

## బాధితులకు అండగా..! మాజీ ఎమ్మెల్యే కూనా..!

అంటీలియా మీదుగా 100 ఫీట్ల రోడ్డు వివాదంపై పత్రికా సమావేశం..



- ప్రభుత్వ అసైన్డ్ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే తెరపైకి రోడ్డు వివాదం..
- బాధితులు కొనుగోలు చేసుకున్న నివాసితులను ఇబ్బందులకు గురి..
- గత 15 ఏళ్ళుగా ప్లాట్ల క్రయవిక్రయాల్లో మధ్యవర్తిత్వం వహించిన వ్యక్తికి తెలియదా.?
- ఒక్కసారిగా "ఏపిఆర్ ప్రణవ్ అంటీలియా" మీదుగా రోడ్డు అంటూ ఫిర్యాదులు..
- బాధితులతో ప్రెస్‌మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్..
- అంటీలియా నివాసితుల జోలికి వస్తే ఊరుకునేది లేదని కూనా ఆగ్రహం..

-3 లో

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

హైదరాబాద్ పెన్ పవర్: కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. "వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి? రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా?

-2 లో



# నల్సర్ విశ్వవిద్యాలయంలో.. 22వ స్నాతకోత్సవం..





ముఖ్యమంత్రికి పూలబోకెతో ఆహ్వానం పలికిన జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా..



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పూలబోకెను అందేసి ఆహ్వానం పలికిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

## నల్సర్‌ను ప్రత్యేకంగా చూపించేది విద్యా నైపుణ్యం..

జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.. నల్సార్‌ను ప్రత్యేకంగా చూపించేది విద్యా నైపుణ్యం మాత్రమే కాదు, చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత అని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా కేంద్రాల పనిలో, అలాగే సామాజిక న్యాయంపై దాని బలమైన దృష్టిలో ఈ నీతి ఎలా స్పష్టంగా కనిపిస్తుందో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. న్యాయవాద వృత్తి యొక్క విస్తృత పాత్రను ప్రతిబింబిస్తూ, వర్ణవివక్ష, సామాజిక వివక్షత వంటి అణచివేత వ్యవస్థలను సవాలు చేసిన న్యాయవాదుల వారసత్వాన్ని ఆయన స్నాతకులు స్వీకరించాలని ఉద్బోధించారు.. పరివర్తన సాధనంగా చట్టానికి ఉన్న సామర్థ్యాన్ని పట్టభద్రులకు గుర్తు చేశారు. అదే సమయంలో, న్యాయ వృత్తి యొక్క వ్యక్తివాద ఒంటరి స్వభావాన్ని పెంచే ప్రమాదం ఉందని గవాయ్ గుర్తు చేశారు.. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి వచ్చిన ఒక అధ్యయ నాన్ని ఆధారంగా చేసుకుని, న్యాయ వృత్తిని తసామాజిక రంగంలో ఇచ్చే ఉన్నత స్థానాన్ని ప్రస్తావించారు.. భారతదేశంలో కూడా ఇది నిజమేనన్నారు..ఇక్కడ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఇతర సంస్థల కంటే మెరుగుగా ఉన్నాయని, వాటి నుండి మంచి ప్రయోజ నాన్ని ఆశించడమే సబబు అన్నారు . కేవలం ఉన్నత నైపుణ్యాల కారణమే గాక, సృజనాత్మకత నిర్మాణాత్మక వల్లనే న్యాయవాద వృత్తిలో విజయం సాధ్యం అన్నారు.

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 12:** నల్సార్ విశ్వవిద్యాలయాన్ని ప్రత్యేకంగా గుర్తింపును ఇచ్చేది, విద్యా నైపుణ్యం మాత్రమే కాదుని, చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత అని జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.. శనివారం షామీర్‌పేట్ లోని నల్సర్ న్యాయ విశ్వవిద్యాలయంలో 22వ వార్షిక స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవంలో ప్రసంగించారు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ గౌరవ అతిథులుగా హాజరయ్యారు.. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ ఛాన్సలర్ జస్టిస్ సుజోయ్ పాల్ ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు..

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు తన ప్రారంభోపన్యాసంలో వార్షిక నివేదికను, గతేడాది విశ్వవిద్యాలయానికి సంబంధించిన విద్యా విజయాలను సమర్పించారు.. ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు విద్యా నైపుణ్యం, రాజ్యాంగ విలువలు మరియు సమ్మిళిత వృద్ధికి నల్సార్ కట్టుబడి ఉందని తెలిపారు..










### బస్సు నడిపిన తెలంగాణ మంత్రి
## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి!

- మొదటి పేజీ తరువాయి

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి 40 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి స్వయంగా బస్సు నడిపి అందరిలో ఉత్సాహం నింపారు.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డ్రైవర్ సీటులో కూర్చొని కొంత దూరం బస్సు నడపగా, మంత్రి పొన్నం ప్రభాకర్, వేముల వీరేశం, మరికొందరు నాయకులు అందులో ప్రయాణించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బస్సు నడుపుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు.

మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.



బాచుపల్లి ఏపిఆర్ ప్రణవ్ అంటీలియాలో మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్..

# భాదితులకు అండగా..!

# మాజీ ఎమ్మెల్యే కూనా..!

## అంటీలియా మీదుగా 100 ఫీట్ల రోడ్డు వివాదంపై పత్రికా సమావేశం..



హైడ్రా అధికారులు కూల్చేసిన చోట పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే..

- ప్రభుత్వ అసైన్డ్ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే తెరపైకి రోడ్డు వివాదం..
- బాధితులు కొనుగోలు చేసుకున్న నివాసితులను ఇబ్బందులకు గురి..
- గత 15 ఏళ్ళుగా ప్లాట్‌ల క్రయవిక్రయాల్లో మధ్యవర్తిత్వం వహించిన వ్యక్తికి తెలియదా.?
- ఒక్కసారిగా "ఏపిఆర్ ప్రణవ్ అంటీలియా" మీదుగా రోడ్డు అంటూ ఫిర్యాదులు..
- బాధితులతో ప్రెస్‌మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్..
- అంటీలియా నివాసితుల జోలికి వస్తే ఊరుకునేది లేదని కూనా ఆగ్రహం..



**రియల్ ఎస్టేట్ మాఫియాతో చేతులు కలిపి, కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని కాజేసే ప్రక్రియలో భాగంగా.. హైదరాబాద్ పాతబాట పేరుతో హైడ్రాకు ఫిర్యాదులు చేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తికి 15 ఏళ్ళుగా ఫ్లాట్‌ల క్రయవిక్రయాల్లో, కీలకంగా మధ్యవర్తిత్వం వహించినప్పుడు,ఈ 100 ఫీట్ల రోడ్డు వ్యవహారం గుర్తుకు రాలేదా..? అంటూ బాచుపల్లి "ఏపిఆర్ ప్రణవ్ అంటీలియా" విల్లా వాసులు పత్రికా సమావేశంలో ప్రశ్నించారు.. సదరు ఫిర్యాదు దారుడు రోడ్లను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాన్ని కూడా ప్రపజెక్టర్ ద్వారా, మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్‌కి చూపారు..! సంబంధిత వ్యక్తి ట్విట్టర్(ఎక్స్‌లో) పెట్టిన ఫిర్యాదులను కూడా సమావేశంలో స్క్రీన్‌పై ప్రదర్శించారు.. తాముకూడా చాలా ఫిర్యాదులు చేయగలమని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆగ్రహం వ్యక్తం చేశారు.. దీంతో విల్లా వాసుల సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే స్పందించి, అంటీలియా నివాసితులని ఇబ్బందులకు గురిచేస్తే, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కూనా హెచ్చరించారు..**

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 12:

పక్కనే ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమిని కొట్టేసేందుకు..! రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే.. ప్రణీత్ ఆంటీలియా మీదుగా 100 ఫీట్ రోడ్డు వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని..! ప్రణీత్ ఆంటీలియా నివాసితుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్ ఆరోపించారు... బాచుపల్లి ఏపిఆర్ ప్రణవ్ ఆంటీలియాలోని కాలనీ క్లబ్ హౌస్‌లో నివాసితులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నివాసితులకు అండగా నిలిచారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మల్లంపేట్ సర్వే నెంబర్ 170 లోని అసైన్డ్ భూమిలో రియల్ ఎస్టేట్ దందా కోసమే కొందరు ప్రణీత్ ఆంటీలియాలో రోడ్డు ఉందని పాత నక్షాలు చూపిస్తూ హైడ్రా అధికారులను, తప్పుదోవ పట్టిస్తున్నారని శ్రీశైలం గౌడ్ ఆరోపించారు.. గత పది పదిహేనేళ్ళుగా నివాసం ఉంటున్న ప్రణవ్ ఆంటీలియా విల్లావాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.. కొందరు స్వంత ప్రయోజనాల కోసమే గేటెడ్ కమ్యూనిటీ వాసులను భయభ్రాంతులకు గురి చేయడం సబబు కాదని శ్రీశైలంగౌడ్ ఆరోపించారు.. కాలనీని అత్యంత సుందరంగా అభివృద్ధి చేసుకున్మ బాధితుల నివాసాలలో అలజడి సృష్టించే ప్రయత్నంగా కూనా భావించారు.. కాలనీ వాసుల సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని అంటీలియా నివాసితులకు మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు రాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# కొనుగోలు చేసి మోసపోయాం..







- రెరా-ప్లీజ్-హెల్ప్.. అంటూ బాధితుల దర్నా..
- బాచుపల్లి ఫెసిఫికా కన్‌స్ట్రక్షన్ హైరైజ్ నెబుల్లా టవర్స్ బాధితుల ఆందోళన...
- అపార్ట్‌మెంట్‌ల సముదాయాల ముందు ప్లకార్డులతో ధర్నాకు దిగిన బాధితులు..

**దుండిగల్, పెన్ పవర్, జూలై 12:** రెరా ప్లీజ్ హెల్ప్- సేవ్ లైఫ్స్ ఆఫ్ నిబుల్లా ఫ్లాట్ ఓనర్స్ ప్లాకార్డుల ప్రదర్శనతో.. తాము మోసపోయాం అంటూ బాచుపల్లి నెబుల్లా టవర్స్ బాధితులు శనివారం రోడ్డుకు ఎక్కారు.. ఫెసిఫికా కన్‌స్ట్రకన్ బిల్డర్ బాచుపల్లి గ్రామ పరిధిలోని, సర్వే నెంబర్స్ 213, 214, 218 లలో తొమ్మిదిన్నర ఎకరాల్లో హైరైజ్ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణాలు చేపట్టారు.. అయితే పెసిఫికా కన్‌స్ట్రకన్ సంస్థ ఫ్రీ లాంచింగ్ పేరుతో, బిల్డర్ 2016లో నిర్వహించిన మేళాకు వెళ్ళి మోసపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.. సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్‌ను, రూ. 850 ఎస్ఎఫ్‌టీ చొప్పున ఇళ్లు నిర్మించేందుకు గాను.. ఎస్ఎఫ్‌టికీ రూ.3500 ధర చొప్పున విక్రయాలు జరిపారని బాధితులు మీడియాకు వివరించారు.. అయితే ఫ్రీ లాంచింగ్‌లో ఫ్లాట్స్ విక్రయాల సమయంలో 4 ఏళ్లలోపు అంటే 2020 వరకే సకల సౌకర్యాలతో (పూర్తి ఏమినిటీస్) తో ఇళ్లను పూర్తి చేసి అప్పగిస్తామని ఫెసిసిఫీకా బిల్డర్ అగ్రిమెంట్ ఇచ్చినప్పటికీ..! అపార్ట్‌మెంట్‌లను అగ్రిమెంట్ ప్రకారం బిల్డర్ నేటికీ పనులు పూర్తి చేయకపోగా, ఎస్ఎఫ్‌టికీ మరో వెయ్యి రూపాయలు ధర చెల్లించాలని, ఒక్కో బాధితుడు రూ.2 లక్షలు అదనంగాఅదనంగా చెల్లించాలని లబ్ధిదారులకు లేఖలు పంపించారు.. దీంతో బాధితులు శనివారం కన్‌స్ట్రకన్ ముందు ఆందోళన చేపట్టారు.. రెరా చట్టాలను ఉల్లంఘిస్తూ ఫెసిఫీకా బిల్డర్ తమకు ఇళ్లను అప్పగించడంలేదని

ఆవేదన వ్యక్తం చేశారు.. తొమ్మదేళ్ళుగా బ్యాంకు రుణాలకు వడ్డీలు కట్టలేక ఒకవైపు..! బిల్డర్ ఇళ్ళని పూర్తి చేయకపోవడం వలన అద్దెలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు ఆవేదన చెందారు.. సకాలంలో అప్పజెప్పకపోవడమే గాక.. అదనంగా డబ్బులు డిమాండ్ చేయడం అన్యాయమని అన్నారు..తమ సమస్యలపై రెరా, మరియు ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు..

# బీసీ రిజర్వేషన్లు అంశం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై పాయల్ శంకర్ విమర్శలు

- బీసీ రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారని విమర్శలు
- మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీంకోర్టు అంగీకరించవని వెల్లడి
- కాంగ్రెస్ ఎప్పుడూ మాట మీద నిలబడలేదన్న పాయల్ శంకర్



**హైదరాబాద్ పెన్ పవర్:** బీసీ రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారని, మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీంకోర్టు అంగీకరించవని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చూస్తుంటే బీసీలను మోసం చేస్తున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్డినెన్సు తీసుకురాకుండానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఇచ్చిన మాట మీద నిలబడలేదని ఆయన మండిపడ్డారు. శాసనసభ సమావేశాలను ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లను ఏ విధంగా అమలు చేస్తారో చర్చించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా, బీసీలకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాటకు కట్టుబడాలని ఆయన సూచించారు.

# 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారి మహిళా రెస్క్యూ బృందం

- తొలి మహిళా రెస్క్యూ బృందంగా శిక్షణ పొందిన 13 మంది అమ్మాయిలు
- విపత్కర పరిస్థితుల్లో సేవలు అందించేలా 14 రోజుల పాటు శిక్షణ
- ధ్రువీకరణ పత్రాలను అందుకున్న మహిళా రెస్క్యూ టీమ్



**హైదరాబాద్ పెన్ పవర్:** 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణిలో పలువురు మహిళలు తొలి మహిళా రెస్క్యూ బృందంగా శిక్షణ పొందారు. సింగరేణిలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవలు అందించేలా ఈ మహిళలు సన్నద్ధమయ్యారు. బొగ్గు బావిలోకి నీరు వచ్చినా,
విషవాయువు వ్యాపించినా, లేదా ఇతర విపత్కర పరిస్థితులు తలెత్తినా వీరు సేవలు అందించనున్నారు. 13 మంది యువతులకు సింగరేణి యాజమాన్యం శిక్షణ ఇచ్చింది. వీరు 14 రోజుల పాటు కఠోర శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం సింగరేణి సీఎండీ వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు.

## కె. కేశవరావు ఏం మాట్లాడుతున్నారో.. కాంగ్రెస్‌లోకి వెళ్లాకే అలా తయారయ్యారు: శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళాకే ఆయన అలా తయారయ్యారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్సు వ్యవహారంలో బీఆర్ఎస్ నాయకులకు అవగాహన లేదని కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్సు ఎందుకు ఇవ్వడం లేదని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఎలాంటి చిక్కులు లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బీఆర్ఎస్ మొదటి నుండి డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ అంశంపై కేశవరావు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నేతలను ఏమీ అనలేక ఆయన బీఆర్ఎస్ నేతలను విమర్శిస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వానికి సహకరించాలని కె. కేశవరావు చెబుతున్నారని, కానీ తప్పు చేస్తుంటే కూడా సహకరించాలా? అని ఆయన ప్రశ్నించారు.

## ఆర్థిక కష్టాల్లో పాక్.. ఆసిమ్ మునీర్ లగ్జరీ విదేశీ పర్యటనలు.. సోషల్ మీడియాలో ప్రజల ఆగ్రహం!

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం దాయాది దేశం పాకిస్థాన్ ఆర్థికంగా దయనీయ స్థితిలో ఉంది. అప్పుల ఊబిలో పాక్ కొట్టుమిట్టాడుతుంటే ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ మాత్రం వరుస విదేశీ పర్యటనలతో ఎంజాయ్ చేస్తున్నాడనే విమర్శలు పెరుగుతున్నాయి. ఒకపక్క ప్రజలకు కనీస అవసరాలైన తిండి, సామాజిక భద్రత కోసం పోరాడుతుంటే ఆర్మీ పెద్దలు డబ్బు దుబారా చేస్తున్నారు. మునీర్ చేయనున్న ఇండోనేషియా, శ్రీలంక పర్యటనల్లో లగ్జరీ ఖర్చులపై పాకిస్థాన్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న దేశంలో ఉన్నత వర్గాల ప్రత్యేక హక్కులు, సైనిక దుబారా గురించి ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. దౌత్య సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నంలో మునీర్ ఈ నెల చివర్లో ఇండోనేషియాకు వెళ్లిన సంగతి తెలిసిందే. మే ప్రారంభంలో జరిగిన ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (%ూ×జ%) పార్లమెంటరీ యూనియన్ సమావేశంలో కాశ్మీర్‌పై భారతదేశంపై బలమైన సూచనను తీసుకురావడానికి ఇస్లామాబాద్ చేసిన ప్రయత్నాలను జకార్తా, ఈజిప్ట్, బహ్రెయిన్ అడ్డుకున్న తరుణంలో తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఇండోనేషియాలో దిగడానికి ముందే, మునీర్ జూలై 20 నుండి 23 వరకు శ్రీలంకకు విలాసవంతమైన పర్యటనకు వెళ్లనున్నట్లు తేలింది. అయితే మునీర్ పర్యటనకు ప్రత్యేక విమానం, బైక్ ఎస్కార్ట్, హెలికాప్ట్ రైడ్స్, గైడెడ్ సిటీ టూర్ అలాగే కొలంబియాలో పర్యటన సమయంలో ఉండేందుకు ఫైవ్ స్టార్ హోటల్ బస వంటి దుబారా ఖర్చులపై పాక్ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐఎంఫ్ కఠిన చర్యల కారణంగా పాక్ క్యాబినెట్ మంత్రులకు కూడా ఈ ప్రత్యేక హక్కులు, సౌకర్యాలు నిలిపివేసిన క్రమంలో మునీర్ పర్యటనకు భారీగా వెచ్చించటం సరికాదనే వాదనలు వినిపిస్తున్నాయి.

# వర్షంలో షెల్టర్ అడిగినందుకు..భక్తులను దారుణంగా కొట్టిన షాపు ఓనర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజస్థాన్‌లోని సీకర్ జిల్లాలో ఉన్న ప్రసిద్ధ ఖాతు శ్యామ్ దేవాలయం దగ్గర ఇటీవల దారుణ సంఘటన జరిగింది. వర్షం నుంచి ఆశ్రయం పొందేందుకు దుకాణంలోకి ప్రవేశించిన భక్తులను దుకాణదారులు విచక్షణారహితంగా కొట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తమైంది.

**ఎలా జరిగింది?**

ఈ ఘటన ఖాతు శ్యామ్ దేవాలయం సమీపంలోని షాపుల దగ్గర శుక్రవారం(జూలై 11) ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో జరిగింది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నుంచి వచ్చిన కొందరు భక్తులు బాబా శ్యామ్ దర్శనం కోసం ఖాతు శ్యామ్ జీకి వచ్చారు. ఉదయం భారీ వర్షం కురుస్తుండటంతో భక్తులు వర్షం నుంచి రక్షించుకునేందుకు శ్యామ్ కుండ్ సమీపంలోని ఓ దుకాణం లోకి వెళ్లారు. భక్తులు దుకాణదారుడిని కొద్దిసేపు లోపల ఆశ్రయం పొందేందుకు అనుమతి కోరగా, దుకాణదారుడు నిరాకరంచడమే కాకుండా వారిపై దురుసుగా ప్రవర్తించాడు.

దీంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం మొదలై అది తోపులాట వరకు దారితీసింది.

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో దుకాణదారులు ,వారి ఉద్యోగులు కర్రలతో భక్తులపై దాడి చేశారు. దీనికి ప్రతిగా భక్తులు కూడా ప్రతిఘటించారు..ఫలితంగా ఇరుపక్షాల మధ్య తీవ్రమైన ఘర్షణ జరిగింది. ఈ దాడిలో షాప్ కీపర్లు మహిళలను కూడా వదల్లేదు. వారిని కూడా కర్రలతో దారుణంగా కొట్టారు. వారి మంగళసూత్రాలు, బంగారు గొలుసులు కూడా లాక్కున్నారని భక్తులు ఆరోపించారు.ఈ దాడిలో పిల్లలు కూడా గాయపడినట్లు తెలుస్తోంది.

దాడికి సంబంధించిన మొత్తం ఎపిసోడ్ ను అక్కడున్న వారు ఒకరు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన వారంతా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈవిషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని నలుగురు దుకాణదారులు మాంగీలాల్, మేఘ్రాజ్ యోగి, రాజ్‌కుమార్, రాకేష్ మీనాలను అరెస్టు చేశారు. మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. అయితే కొందరు భక్తులు పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక అధికారి అదంతా మర్చిపోయి ఇంటికి వెళ్ళండి అని చెబుతున్నారని భక్తులు ఆరోపించారు. ఇది భక్తులలో మరింత ఆగ్రహాన్ని పెంచింది.

ఆలయం చుట్టూ దుకాణాలు నడుపుతున్న కొందరు వ్యక్తులు గతంలో కూడా ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడ్డారని స్థానికులు చెబుతున్నారు. వారికి ఆలయ అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉండటం వల్లే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ సంఘటన మతపరమైన ప్రదేశాలలో భక్తుల భద్రత ,స్థానిక దుకాణదారుల ప్రవర్తనపై తీవ్ర చర్చకు దారితీసింది.

# వెరైటీ వెడ్డింగ్ ఇన్విటేషన్ నెట్టింట వైరల్.. ఆ పెళ్లికి వెళ్లాలంటే..15వందలు చెల్లించాల్సిందే..






**హైదరాబాద్ పెన్ పవర్:**పెళ్లి అంటే వధువరులు, కుటుంబ సభ్యులు, బంధువులకోలాహలం.. పెళ్లి బాజాలు, సాంప్రదాయ బద్దంగా పెళ్లి తంతు, రుచికరమైన భోజనాలు, ఆ తర్వాత గ్రాండ్ గా బరాత్ లు ఉంటాయి మనందరికి తెలుసు.కానీ వధువరులు లేకుండా, బంధువులు లేకుండా పెళ్లి ఎప్పుడైనా చూశారా.. పోనీ విన్నారా.. నోయిడాలో ఇలాంటి పెళ్లికి ఆహ్వానం పలికారు కొందరు. వారి ఉద్దేశం ఏంటో తెలియదు కానీ.. ఈ విచిత్రమైన వెడ్డింగ్ ఇన్విటేషన్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

నోయిడాలో ఇటీవల ఒక విచిత్రమైన, ఆసక్తికరమైన వివాహ ఆహ్వానం(ఫేక్ వెడ్డింగ్ ఇన్విటేషన్) వైరల్ అవుతోంది. ఇందులో దుల్హా (వరుడు) ,బంధువులు (రిష్టేదార్) ఉండరని, కేవలం ధోల్స్, నృత్యం, విందు మాత్రమే ఉంటాయని ఈ ఆహ్వాన పత్రికలో రాసి ఉంది. ఈ ఆహ్వానం నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంది. సాధారణంగా పెళ్ళి అంటే వధూవరులు, బంధుమిత్రులు, ఆచారాలు ఉంటాయి. కానీ ఈ ఆహ్వానంలో ఆ సంప్రదాయాలన్నింటినీ పక్కన పెట్టి, కేవలం వేడుకలో ఆనందించే అంశాలైన సంగీతం, నృత్యం, భోజనంపై మాత్రమే దృష్టి పెట్టారు. ఇదే ఈ ఆహ్వానం వైరల్ అవ్వడానికి ప్రధాన కారణం. ఇది కేవలం సరదా కోసం ఏర్పాటు చేసిన ఓ సామాజిక వేడుకలా అనిపిస్తుంది.

**ఆహ్వానంలో ఏముంది?**

ఆరయాన్ష్ అనే యూజర్ ఫేక్ వెడ్డింగ్ అనే పేరుతో ఉన్న ఈ ఆహ్వానాన్ని %శ% (గతంలో ట్విట్టర్)లో షేర్ చేశారు. ఆ ఆహ్వానంలో లైవ్ బ్యాండ్ ,ధోల్, లైవ్ ఫుడ్ కౌంటర్, డెకరేషన్, ఎథ్నిక్ వేర్ ,సెల్ఫీ బూత్ గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి వేదిక నోయిడాలోని గార్డెన్స్ గల్లెరియా మాల్‌లో ఉన్న ట్రిప్పీ టెకీలా అని రాశారు. ఈ బారాత్ జూలై 12 శనివారం రాత్రి 8:00 గంటలకు ప్రారంభమవుతుంది.. సాంప్రదాయ దుస్తులు ధరించి ఉచిత షాదీ వాలీ %ూ××ు% పొందండి అని కూడా ఆహ్వాన పత్రంలో రాశారు. ఈ కార్యక్రమానికి టిక్కెట్ల ధర రూ. 999 నునంచి రూ. 1499 మధ్య ఉంటుందని మెన్షన్ చేశారు. మహిళా కవర్ ఛార్జ్ రూ. 999, స్టాగ్ కవర్ ఛార్జ్ ,జంట కవర్ ఛార్జ్ రూ. 1499. అందులో రాశారు.

ఈ పోస్ట్ లో ఇప్పుడు మీరు రూ. 1499 చెల్లించి ఫేక్ వెడ్డింగ్ కు హాజరు కావచ్చు. వధువరులు వద్దు, బంధువులు వద్దు, మీరు రండి, వైబ్ తీసుకొని ఇంటికి వెళ్లండి. ఇది రుచికరమైన భోజనం, ధోల్, డ్యాన్స్ ,ఇన్‌స్టాగ్రామ్ విలువైన ఫొటోలను కవర్ చేస్తుంది. వైల్డ్ కాన్సెప్ట్!” అని ఫేక్ వెడ్డింగ్ ఫొటోతో ట్యాగ్ చేశారు.

ధోల్స్, డ్యాన్స్, విందు: ఈ వేడుక ప్రధాన ఆకర్షణలు సంప్రదాయ డప్పులు, డ్యాన్సులు,పెద్ద విందు. భారతీయ వివాహాలలో ప్రజలు ఎక్కువగా ఆనందించే అంశాలు ఇవే కావడం విశేషం.ఈ 'నకిలీ పెళ్లి' వెనుక ఉన్న నిర్వాహకులు లేదా వారి ఖచ్చితమైన ఉద్దేశ్యం గురించి స్పష్టమైన సమాచారం లేదు. అయితే ఇది ఓ ప్రచార కార్యక్రమం కావచ్చని, ఓ సామాజిక ప్రయోగం కావచ్చని, లేదా స్నేహితులు కలిసి ఒక పెద్ద, సరదా పార్టీని నిర్వహించడానికి చేసిన ప్రయత్నం కావచ్చని పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఈ వినూత్న ఆహ్వానం.. ఇప్పుడున్న సాంప్రదాయాలకు భిన్నంగా చుట్టాలులేని వారికి చుట్టాలతో ఎంజాయ్ చేసిన ఫీలింగ్ అందించే సోషల్ మీట్ నిర్వహించడం లాంటిది. వినోదం, డ్యాన్సులు, రుచికరమైన భోజనం ఉంటే చాలు వేడుకను ఘనంగా నిర్వహించవచ్చని ఈ ఫేక్ వెడ్డింగ్ చెప్పకనే చెబుతోంది.

# సెల్ఫీ అంటూ భర్తను నదిలోకి తోసేసిన భార్య.. అదృష్టంతో బతికిన భర్త.. ఇప్పుడు భార్య పరిస్థితి ఏంటీ..?

**హైదరాబాద్ పెన్ పవర్:**క్రైమ్.. సస్పెన్స్.. థ్రిల్లర్.. థియేటర్ లో కాదు.. రియల్ లైఫ్ లో.. మన మధ్య.. మన చుట్టూనే చూడవచ్చు అనేలా జరుగుతున్నాయి ఈ మధ్య నేరాలు. డైరెక్టర్లకు, పోలీసులకు కూడా ఊహకు అందనంత ప్లాన్లు, ట్విస్టులతో రెచ్చిపోతున్నారు. భర్త బాధితుల సంఘం అటుంచింతే.. భార్య బాధితుల సంఘం బలోపేతం అయ్యేందుకు మహిళలు కృషి చేస్తున్నారా ఏంటి అన్నట్లుగా మారింది పరిస్థితి. ఒకరు ముక్కలు ముక్కలుగా నరికి డ్రమ్ లో వేసి సిమెంటు, నీళ్లు పోస్తే.. మరొకరు హనీమూన్ కు తీసుకెళ్లి నట్టడవిలో పాతిపెట్టిన ఘటనలు ఇటీవలే చూశాం. ఇప్పుడు మాట్లాడుకుంటున్న ఇన్సిడెంట్ అంత క్రూరమైంది కాకపోయినా.. క్రిమినల్ బ్రెయిన్ మాత్రం అలాంటిదే అనేలా ఉంది ఈ ఘటన. అదేంటో కాస్త వివరంగా తెలుసుకుందాం.

కర్ణాటకలో షాకింగ్ ఇన్సిడెంట్ వెలుగులోకి వచ్చింది. ఇద్దరు కొత్తగా పెళ్లైన భార్యాభర్తలు సరదాగా నది బ్రిడ్జిపై సెల్ఫీ తీసుకుంటుండగా భర్త నదిలో పడిపోయి ఆల్ మోస్ట్ చచ్చీ బతికాడు. సెల్ఫీ తీయమని చెప్పి తన భార్యే తనను తోసేసిందని ఆ భర్త అంటుంటే.. నేను తోయలేదు.. తనే పడిపోయాడని భార్య అంటోంది. ఊహకందని ట్విస్ట్ ఉన్న ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

శనివారం (జులై 12) కర్ణాటక రాయిచూర్ జిల్లాలో జరిగింది ఈ షాకింగ్ ఘటన. భార్య భర్తలు ఇద్దరూ



కృష్ణా నది బ్రిడ్జిపై వెళ్తుండగా.. సెల్ఫీ తీయమని అడిగింది భార్య. ఆమె ముచ్చట కాదనకుండా సెల్ఫీ తీసేందుకు ఫోన్ తీసి.. ఇద్దరినీ కవర్ చేస్తూ సెల్ఫీ తీయటం మొదలు పెట్టాడు. సడెన్ గా నీళ్లలో పడిపోవటంతో తన ప్రాణాలు నీళ్లలో కలిసిపోతాయని అనుకున్నాడు. చాలా విశాలంగా పారుతున్న నదిలో ఏ ఒడ్డుకు చేరుదామన్నా ఈదలేనంత దూరం. ఈత వచ్చు కాబట్టి.. ఈదుకుంటూ ఒక రాయిని దొరికంచుకుని.. వేలాడుతూ కూర్చుని " కాపాడండి".. అంటూ అరవటం మొదలుపెట్టాడు.

అటుగా వెళ్తున్న గ్రామస్తులు చూసి.. వెంటనే తాడు సహాయంతో ఆ యువకుణ్ని కాపాడారు. నలుగురు లాగుతుండగా తాడును నడుముకు కట్టుకుని ఈదుతూ చివరికి బ్రిడ్జిపైకి ఎక్కి ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సందర్భంగా " ఎందుకు నదిలో దూకావు.." అని వాళు ప్రశ్నించగా.. "నేను దూకలేదు.. నా భార్యే నన్ను తోసేసింది" అని చెప్పడంతో అందరూ షాకయ్యారు.

గ్రామస్తులు నీళ్లలో నుంచి ఆ యువకుడిని కాపాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రాయిచూర్ జిల్లాలోని కడలూర్ గ్రామ సమీపంలో కృష్ణానది దగ్గర ఈ ఘటన జరిగింది. తెలంగాణలోని నారాయణపేటకు, కర్ణాటక రాయిచూర్ బోర్డర్ లో ఈ షాకింగ్ ఇన్సిడెంట్ చోటుచేసుకుంది.

నువ్వే తోశావు.. నువ్వే పడిపోయావు.. బ్రిడ్జిపైనే భార్య భర్తల గొడవ:నదిలో నుంచి బయట పడిన భర్త తాటప్ప కోపంతో "నువ్వే నన్ను తోసేశావ్" అని అరుస్తుండగా.. "నేను తోయలేదు.. నువ్వే పడిపోయావ్.. " అంటూ సమాధానం చెప్పింది. ఒకరిపైనొకరు నిందించుకుంటుండగా.. స్పాట్ లో బ్రిడ్జిపైనే వాదన పెరుగుతుండటంతో.. గ్రామస్తులు వాళ్ల పేరెంట్స్ కు కాల్ చేశారు. విషయం తెలుసుకున్న పేరెంట్స్ ఘటన స్థలానికి చేరుకుని వాళ్లను ఇంటికి తీసుకెళ్లారు. తర్వాత ఆ అమ్మాయి పరిస్థితి ఏంటి అనేది తెలియాల్సి ఉంది.

**పెళ్లి తర్వాత ఇద్దరి మధ్య గొడవలు:**

ఇద్దరికీ 2025, ఏప్రిల్ లో పెళ్లి జరిగింది. మూడు నెలల్లోనే ఇద్దరి మధ్య గొడవలు పెరిగాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఎప్పుడు ఇద్దరు జగడం ఆడుతూనే ఉంటారని అంటున్నారు. ఈ గొడవల కారణంగానే తన భార్య తనను నదిలోకి తోసేసిందని తాటప్ప ఆరోపిస్తున్నాడు. మరి ఈ ఘటనలో భార్య నిజంగా భర్తను చంపేసే ప్లాన్ లో నదిలోకి తోసేసిందా.. లేక ప్రమాద వశాత్తు పడిపోయి తాటప్పే భార్యను వదిలించుకుందామని నేరం ఆమెపై నెట్టే ప్రయత్నం చేస్తున్నాడా అనేది విచారణలో తేలాల్సి ఉంది. మరో విషయం.. భార్య చంపే ప్రయత్నం చేసిందని భర్త చెప్పిన తర్వాత.. అత్తగారింట్లో ఆమె పరిస్థితి ఏంటి.. భర్త, అత్తింటి వాళ్లు టార్చర్ చేస్తున్నారా లేక తల్లిగారింటికి పంపించారా అనే వివరాలు తెలియాల్సి ఉంది

# పవన్ కళ్యాణ్‌పై ప్రకాష్ రాజ్ ఫైర్.. ఛీ ఛీ అంటూ పోస్ట్!



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ వ్యాప్తంగా హిందీ భాషపై మరోసారి దుమారం రేగుతోంది. రాజకీయంగానే కాదు సినీ ఇండస్ట్రీలోనూ ఈ అంశంపై పెద్ద చర్చనడుస్తోంది. నటుడు, రాజకీయ విశ్లేషకుడు ప్రకాష్ రాజ్ (%ూతీఃఎఎంష్ట్ర ఃఖయ%) మరోసారి నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ (%ూఖఝుఅ ఖుశ్రీఝుఅ%)పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పవన్ కళ్యాణ్, ఓ కార్యక్రమంలో హిందీ భాష ప్రాముఖ్యతపై చేసిన వ్యాఖ్యలు ప్రకాష్ రాజ్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. "దక్షిణాది రాష్ట్రాల ప్రజలు హిందీ నేర్చుకోవడం చాలా ముఖ్యం" అని పవన్ కళ్యాణ్ పేర్కొనడంపై ప్రకాష్ రాజ్ సోషల్ మీడియా వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇద్దరి ఫ్యాన్ మధ్య పెద్ద వారే నడుస్తోంది.

**పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఏమిటి?**

హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మన మాతృభాష అమ్మ అయితే హిందీ పెద్దమ్మ" అని వ్యాఖ్యానించారు. దేశం మొత్తం ఏకం కావడానికి హిందీ ఒక వారధి అని, విద్యా, ఉద్యోగ, వ్యాపార అవకాశాల కోసం భాషా అడ్డంకులు లేకుండా ముందుకు సాగాల్సిన ప్రస్తుత తరుణంలో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర దేశ భాషలు నేర్చుకోగలిగినప్పుడు, హిందీ నేర్చుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. "హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదు, మరింత బలపడటమే" అని కూడా పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. దక్షిణాది సినిమాలు హిందీలో డబ్ అయ్యి భారీగా వసూలు చేస్తున్నప్పుడు, వ్యాపారానికి హిందీ కావాలి కానీ నేర్చుకోడానికి వద్దు అనడం విడ్డూరమని ఆయన అన్నారు.

**ప్రకాష్ రాజ్ ఘాటు వ్యాఖ్యలు**

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ప్రకాష్ రాజ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా తన %శ%లో ఒక పోస్ట్ చేశారు. పవన్ కళ్యాణ్ ప్రసంగం వీడియోను రీట్వీట్ చేస్తూ, "ఈ రేంజ్ కి అమ్ముకోవడమా... ఛీ ఛీ చ%యిబర్ఘుంనెఅఅస్త్ర%" (%ావశ్రీశ్రీఅఅస్త్ర (ఎశీబతీంవశ్రీట) టశీతీ ష్ట్రఅం? ఖస్త్రష్ట్ర... ష్ట్రశీష ంష్ట్రుఎవటబశ్రీ%!) అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు క్షణాల్లో వైరల్‌గా మారాయి, పవన్ కళ్యాణ్ అభిమానుల నుండి ప్రకాష్ రాజ్‌కు తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. పలువురు పవన్ అభిమానులు ప్రకాష్ రాజ్‌పై సోషల్ మీడియాలో బెదిరింపులకు, దూషణలకు దిగారు.

**భాషా వివాదం, రాజకీయ కోణాలు**

గతంలో కూడా హిందీ భాషా రుద్దకంపై ప్రకాష్ రాజ్ తన గళాన్ని బలంగా వినిపించారు. "మీ హిందీ భాషను మాపై రుద్దకండి" అని చెప్పడం మరొక భాషను ద్వేషించడం కాదని, అది "స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం" అని ఆయన గతంలో పేర్కొన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ వంటి దక్షిణాది నాయకుడి నుండి హిందీకి మద్దతు రావడంతో, ఈ భాషా వివాదం మళ్ళీ రాజుకుంది. ఒకవైపు దేశాన్ని ఐక్యం చేసే భాషగా హిందీని చూడాలని పవన్ కళ్యాణ్ అంటుంటే, మరోవైపు దక్షిణాది భాషల గుర్తింపును, సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడుకోవాలని ప్రకాష్ రాజ్ వంటి వారు వాదిస్తున్నారు. ఇప్పటికే హిందీ భాషపై దక్షిణాది రాష్ట్రలు వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పుడు నటుల మధ్య నెలకొన్న ఈ వివాదం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

# మోగనున్న భాజాభజంత్రీలు శ్రావణం నుంచి మొదలయినట్లేగా?



**హైదరాబాద్ పెన్ పవర్:**త్వరలో శ్రావణ మాసం ప్రారంభం కానుంది. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శ్రావణ మాసంలో పెళ్లిళ్లు జోరుగా సాగుతాయి. నాలుగు నెలల పాటు మంచి ముహూర్తాలున్నాయి. అవి దాటాయంటే ఇక మళ్లీ వచ్చే ఏడాది కోసం వెయిట్ చేయాల్సిందే. డిసెంబరు నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ మంచి ముహూర్తాలుండవు. ఈ నాలుగు మాసాల్లో భాజా భజంత్రీలు మోగుతాయి. ఇప్పటి వరకూ వివాహాల కోసం వేచి చూస్తున్న వారు ఇక ఈ నాలుగు నెలల్లో చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే శ్రావణం సందడి ప్రారంభమయింది. అనేక ఫంక్షన్ హాళ్లు ముందుగానే బుక్ చేసుకంటున్నారు. పూజారుల నుంచి డెకరేషన్ చేసే వారి వరకూ, క్యాటరింగ్ చేసే వారికి ఈ నాలుగు నెలలు యమ డిమాండ్ ఉంటుంది.

%ఈ నాలుగు మాసాల్లోనూ...

ఈ నాలుగు మాసాల్లోనూ కొన్ని రోజులు మాత్రమే మంచి ముహూర్తాలుండటంతో ఆరోజుల్లోనే ఎక్కువ మంది పెళ్లిళ్లు చేసుకోవడానికి సిద్ధమవుతుండటంతో అన్ని ధరలు ఒక్కసారిగా పెరిగాయి. దాదాపు నెల రోజుల పాటు ఆషాఢమాసం ఉండటంతో పాటు మూఢమి కూడా రావడంతో ముహూర్తాలు లేవు. దీంతో ఈ నాలుగు నెలల్లో పిల్లలకు పెళ్లిళ్లు చేయాలని పెద్దలు ముహూర్తాలు ముందుగానే నిశ్చయించుకుని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటుండటంతో పెళ్లి సందడి రెండు తెలుగు రాష్ట్రాల్లో నెలకొంది. ఈ నెల 27 నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకూ మాత్రమే మంచి ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు. ఇది దాటిందంటే మళ్లీ కార్తీక మాసంలోనే శుభఘడియలుంటాయని అంటున్నారు.

లక్షకు పైగానే...

పెళ్లిళ్లకు హైదరాబాద్ నగరంతో పాటు విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో ఫంక్షన్ హాళ్లు ముందుగానే బుక్ అయ్యాయి. మార్కెట్ కూడా సందడిగా మారింది. వస్త్ర దుకాణాలు కూడా పెళ్లిళ్ల షాపింగ్ తో కళకళలాడిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ నాలుగు నెలల్లోనే దాదాపు లక్షకు పైగా వివాహాలు జరగవచ్చన్న అంచనాలు వినపడుతున్నాయి. మొత్తం మీద రానున్న నాలుగు నెలల పాటు భాజా భజంత్రీలు, విందుభోజనాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో కల్యాణం - కమనీయం అన్న రీతిలో సాగనున్నాయి. ఫంక్షన్ హాళ్లు కూడా డిమాండ్ పెరిగి పోవడంతో కేవలం పన్నెండు గంటలకే ఇస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇక క్యాటరింగ్ కు కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. సాదాసీదా భోజనం ప్లేట్ 900 రూపాయల వరకూ చెల్లించాల్సి వస్తుంది. మొత్తం తెలుగు రాష్ట్రాలకు పెళ్లి కళ వచ్చేసింది.

# ఈ దీవిలో ఇళ్ల పైకప్పులన్నీ నీలం రంగులో ఉంటాయి... ఎందుకో తెలుసా?




**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రీస్‌లోని సాంటోరిని దీవి, ప్రపంచంలోనే అత్యంత అందమైన ప్రదేశాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ తెల్లటి గోడలు, నీలం రంగు పైకప్పులు కలిగిన భవనాలు కలల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ దీవి యొక్క అద్భుతమైన దృశ్యాలు హనీమూన్ జంటలు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, సినిమా షూటింగ్‌లకు ఇష్టమైన గమ్యస్థానంగా మారాయి. కానీ, సాంటోరినిలో ఓ విచిత్రం గమనించవచ్చు. ఇక్కడి ఇళ్ల పైకప్పులు అన్నీ నీలం రంగులోనే ఉంటాయి. దీని వెనుక నాలుగు ఆసక్తికరమైన కారణాలు ఉన్నాయి.

1. సాంటోరినిలోని చాలా నీలం రంగు గుండ్రని పైకప్పులు చర్చిలపై ఉన్నాయి. గ్రీక్ సంస్కృతిలో నీలం రంగు ఆకాశాన్ని, స్వర్గాన్ని సూచిస్తుంది. ఈ రంగు పవిత్రమైనదిగా భావించబడుతుంది, ఇది శాంతిని, ఆధ్యాత్మికతను తెలియజేస్తుంది. అందుకే, చర్చిల గుండ్రని పైకప్పులను నీలం రంగులో చిత్రించడం సంప్రదాయంగా వస్తోంది.

2. సాంటోరినిలో వేసవి కాలంలో వాతావరణం చాలా వేడిగా ఉంటుంది. తెల్లని గోడలు, నీలి రంగు పైకప్పులు సూర్యకాంతిని పరావర్తనం చేసి, ఇళ్లను చల్లగా ఉంచుతాయి. నీలం రంగు పెయింట్, సున్నపురాయి, స్థానిక రంగులతో తయారవుతుంది, ఇది సులభంగా లభ్యమవుతుంది మరియు సరసమైనది. ఈ రంగు ఇళ్లలో చల్లని, శాంతమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది, ఇది వేడి వాతావరణం తట్టుకోవడానికి అనుకూలంగా ఉంటుంది.

3. నీలం రంగు పెయింట్‌లో ఉపయోగించే మిశ్రమం కీటకాలను తిప్పికొట్టే లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ సహజ కీటక నివారణ లక్షణం సాంటోరిని ఇళ్ల పైకప్పులను నీలం రంగులో చిత్రించడానికి మరొక ముఖ్య కారణంగా ఉంది. ఈ రంగు కీటకాల నుంచి రక్షణ కల్పిస్తూ, ఇళ్లను సురక్షితంగా ఉంచుతుంది.

4. నీలం మరియు తెలుపు రంగులు గ్రీక్ జాతీయ జెండా రంగులను సూచిస్తాయి. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో, జర్మన్ ఆక్రమణలో గ్రీక్ జెండాలను ఎగరవేయడం నిషేధించబడినప్పుడు, సాంటోరిని నివాసులు తమ ఇళ్లను ఈ రంగులలో చిత్రించి, జాతీయ భావాన్ని, తమ దేశ సార్వభౌమత్వాన్ని గట్టిగా చాటారని ఒక కథనం చెబుతోంది. ఈ సంప్రదాయం కొనసాగుతూ, సాంటోరిని యొక్క సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని ప్రతిబింబిస్తోంది.

సాంటోరిని దీవిని సందర్శించేందుకు ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ఉత్తమ సమయం. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రద్దీగా ఉంటుంది. ఈ దీవిలోని తెల్లని ఇళ్లు, నీలం పైకప్పులు, కాల్డెరా దృశ్యాలు, స్థానిక వంటకాలు, వైన్‌లు, అద్భుతమైన సూర్యాస్తమయాలు సందర్శకులను ఆకర్షిస్తాయి

## హైదరాబాద్ ఐటీ కారిడార్?లో కత్తిపోట్ల కలకలం.. అర్ధరాత్రి సోమాలియా దేశస్తుడిపై దాడి



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ఐటీ కారిడార్?లో కత్తిపోట్లు కలకలం రేపాయి. గుర్తు తెలియని దుండగులు ఓ విదేశీయుడిపై కత్తితో దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. సోమాలియా దేశానికి చెందిన అహ్మద్(25), యూనిస్ అబ్ది కరీం హసన్(22) చదువుకునేందుకు హైదరాబాద్ వచ్చారు. మాసబ్ ట్యాంక్?లో నివాసం ఉంటూ హిమాయత్ నగర్?లోని ఓ కాలేజీలో బీసీఏ రెండో సంవత్సరం చదువుతున్నారు. ఈనెల (జూలై) 8వ తేదీ రాత్రి మాసబ్ ట్యాంక్ నుంచి బైక్?పై ఐటీ కారిడార్?కు వెళ్లారు.ఐకియా వద్ద అర్ధరాత్రి 2 గంటల ప్రాంతలో యూ టర్న్ తీసుకుంటున్న క్రమంలో అటుగా వెళ్తున్న వేరే యువకులతో గొడవ జరిగింది. దీంతో ఆగ్రహానికి గురైన గుర్తు తెలియని వ్యక్తులు సోమాలియా యువకులపై దాడి చేశారు. అందులో ఓ యువకుడు సోమాలియా విద్యార్థి అహ్మద్ కడుపులో కత్తితో పొడిచాడు. అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. అహ్మద్?కు తీవ్ర రక్తస్రావం కావడంతో చికిత్స నిమిత్తం పక్కనే ఉన్న మెడికవర్ హాస్పిటల్?కు తరలించారు.

శస్త్రచికిత్స అనంతరం బాధితుడు అహ్మద్ కోలుకుంటున్నాడు. ఈ ఘటనపై అహ్మద్ స్నేహితుడి యూనిస్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యూనిస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అహ్మద్?పై దాడికి పాల్పడ్డ ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మరో ముగ్గురు నిందితుల కోసం పోలీసు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. నిందితుల బైక్ నెంబర్లు కనిపించకపోవడంతో ఐటీ కారిడార్?లోని సీసీ కెమెరాలు నిశితంగా పరిశీలిస్తున్నారు పోలీసులు.

## నెల రోజుల పాటు సెలవులో వీసీ సజ్జనార్!

- రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి సురేంద్ర మోహన్‌కు తాత్కాలిక బాధ్యతలు
- 2021 నుండి టీజీఎస్ఆర్టీసీ ఎండీగా సజ్జనార్
- వ్యక్తిగత కారణాలతో సెలవులకు సజ్జనార్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు పాటు సెలవులు మంజూరు చేసింది. సజ్జనార్ సెలవుల్లో ఉండనున్న ఈ నెల రోజులు టీజీఎస్ఆర్టీసీ ఇన్‌ఛార్జ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్ వ్యవహరించనున్నారని తెలుస్తోంది.సజ్జనార్ 2021 నుండి టీజీఎస్ఆర్టీసీ ఎండీగా కొనసాగుతున్నారు. ఆర్టీసీని ఆర్థిక స్థిరత్వం దిశగా నడిపించడంతో పాటు ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యార్థం ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సెలవులపై వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఆయన వ్యక్తిగత కారణాలతో సెలవులు తీసుకున్నట్లు తెలుస్తోంది.ట

# టేకాఫ్ టూ మేడే... ఎయిరిండియా ప్రాథమిక నివేదిక పూర్తి సారాంశం!

**హైదరాబాద్ పెన్ పవర్:**జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టెకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే ఎయిరిండియా విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న 242 మంది ఉండగా.. అందులో ఒకరు మినహా 241 మంది మరణించారు. విమానం జనావాసాలపై కూలడంతో అక్కడున్న 19 మంది మరణించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ఏఏఐబీ.. తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ఆ నివేదిక పూర్తి సారాంశం చూద్దామ్..!

అవును... జూన్ 12న అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి లండన్ గాట్విక్ కు ఎయిరిండియా విమానం 171, బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్.. మధ్యాహ్నం 1:39 గంటలకు బయలుదేరిన 32 సెకన్లలోపు విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 11ఏ సీటులో కూర్చున్న వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. 2011లో వాణిజ్యపరంగా అరంగేట్రం చేసిన తర్వాత బోయింగ్ 787 విమానంలో ఈ స్థయిలో ప్రమాదం జరగడం ఇదే తొలిసారి!

**టెకాఫ్...!:**

మధ్యాహ్నం 01:37:37 గంటలకు విమానం 153 నాట్లు లేదా సుమారు 283 కి.మీ. వేగంతో టేకాఫ్ అయ్యింది. విమానం గ్రౌండ్ సెన్సార్లు ఎయిర్ మోడ్ లోకి మారాయి. విమానం గాల్లోకి లేచి, ప్రయాణం ప్రారంభించింది. ఆ తర్వాత అది గరిష్టంగా 180 నాట్లు లేదా సుమారు 333 కి.మీ. వేగంతో దూసుకెళ్లింది, స్థిరంగా పైకి ఎగిరింది. ఫ్లాప్ సెట్టింగ్ ఐదు డిగ్రీల వద్ద నమోదు చేయబడింది.. ల్యాండింగ్ గేర్ లివర్ 'డౌన్' స్థానంలోనే ఉంది.. ఇవి రెండూ ప్రామాణిక టేకాఫ్ విధానాలు.



ఆ సమయంలో అహ్మదాబాద్ లోని అంతర్జాతీయ విమానాశ్రయ పరిశరాల్లోని వాతావరణం ప్రశాంతంగానే ఉంది.. ఆకాశం స్పష్టంగా ఉంది.. దృశ్యమానత బాగుంది.. గాలులు ప్రయాణానికి అనుకూలంగా తేలికగా ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని సెకన్లలో ఇంజిన్ 1, ఇంజిన్ 2 లకు సంబంధించిన ఫ్యుయల్ కంట్రోల్ స్విచ్ లు "రన్" నుండి "కటాఫ్" స్థానానికి ఒకదాని తర్వాత ఒకటి సెకను గ్యాప్ లో కదిలాయి!

**కాక్ పీట్ వాయిస్ రికార్డర్!:**

ఈ సమయంలో బ్లాక్ బాక్స్ లోగల రెండు భాగాలలో ఒకటైన కాక్ పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్).. పైలట్ల మధ్య జరిగిన సంభాషణను రికార్డ్ చేసింది! ఇందులో భాగంగా... ఇంజిన్లు తడబడటంతో ఒక పైలట్ (ఎవరనేది కన్ఫాం కాలేదు!) మరో పైలెట్ తో "స్విచ్ లు ఎందుకు ఆపివేసారు?" అని అడిగాడు.. దీనికి సమాధానంగా మరో పైలెట్.. "నేను ఆపలేదు" అని సమాధానం ఇచ్చారు. ఇది స్పష్టంగా రికార్డయ్యింది!

ఇంజిన్ 1, ఇంజిన్ 2 స్విచ్ లు రెండింటినీ "రన్" స్థానానికి తిరిగి మార్చారు. ఈ విషయాన్ని బ్లాక్ బాక్స్ సూచిస్తుంది. ఈ సమయంలో ఇంజిన్ లోకి ఇంధనం వచ్చి థ్రస్ట్ రికవరీ అవుతుంది. అయితే మొదటి ఇంజిన్ తిరిగి ఆన్ అవడం ప్రారంభించింది కానీ, ఎంత ప్రయత్నించినా రెండో ఇంజిన్ మాత్రం నిర్దిష్ట వేగాన్ని అందుకునేలా చేయలేకపోయింది!

డ్యూయల్ ఇంజిన్ వైఫల్యం సంభవించినప్పుడు ఒక చిన్న ప్రొపెల్లర్ అయిన రామ్ ఎయిర్ టర్బైన్ (ఆర్.ఏ.టీ) టేకాఫ్ సమయంలో యాక్టివేట్ చేశారు. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించింది. వాస్తవానికి ఆర్.ఏ.టీ.. కీలకమైన వ్యవస్థలను నిలబెట్టడానికి అత్యవసర శక్తిని అందిస్తుంది. అయితే.. ఇంజిన్ లకు థ్రస్ట్ ను మాత్రం ఉత్పత్తి చేయదు. అప్పటికే విమానం భూమి నుండి కొన్ని వందల అడుగుల ఎత్తులో ఉంది.

ఈ క్రమంలో... పైలట్ నుంచి "మేడే మేడే మేడే" కాల్ ఏటీసీకి వచ్చింది. ఏటీసీ నుంచి రియాక్షన్ వచ్చినా, పైలట్ నుంచి స్పందన లేదు! తర్వాత... మధ్యాహ్నం 01:39:11 గంటలకు డేటా రికార్డింగ్ ఆగిపోయింది. 1:39:32 గంటలకు విమానం రన్ వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని హాస్టల్ ను ఢీకొట్టింది. దానితో ఒక అగ్నిగోళంలా మారిపోయింది.

**ఇద్దరు పైలట్లు!:**

ఇక పైలట్ల విషయానికొస్తే... కమాండర్, పైలట్ పర్యవేక్షణ కెప్టెన్ సుమీత్ సభర్వాల్, పైలట్ ఫ్లయింగ్ ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్ ఇద్దరూ అనుభవజ్ఞులు.. ఆరోగ్యంగా ఉన్నారు. ఇందులో భాగంగా... కెప్టెన్ సబర్వాల్ కు 11,500 గంటలకు పైగా అనుభవం ఉండగా... ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కు 3,400 గంటలకు పైగా విమానయాన అనుభవం ఉంది. ఇద్దరూ కూడా చాలా అద్భుతమైన, గొప్ప నిపుణులు!

**రెండు ఇంజన్లు!:**

ఈ విమానంల్లోని రెండు ఇంజిన్లు బాగానే ఉన్నాయి! ఇందులో భాగంగా.. కుడి ఇంజిన్ కొత్తది కాగా దాన్ని 2025 మార్చిలోనే అమర్చారు! ఇక ఎడమ ఇంజిన్ విషయానికొస్తే.. దీన్ని చివరిసారిగా 2023లో సర్వీస్ చేశారు.. దాని నెక్స్ట్ మెయింటినెన్స్ 2025 డిసెంబర్ లో జరగాల్సి ఉంది.ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు పరిమితుల్లోనే

ఉన్నాయి.. విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవు.. విమానంలో ఇంధనం కూడా స్వచ్ఛంగానే ఉంది.. కలుషితమైన ఆనవాళ్లు లేవు! మరోవైపు.. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తయ్యింది. తదుపరి విచారణ జరుగుతుంది!

# స్థానిక సంస్థల చరిత్ర.. పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి..

**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక వనరులను సద్వినియోగం చేయడంలోనూ, మానవ వనరులను సద్వినియోగం చేయడంలోనూ ప్రతిపౌరుడు పరిపాలనలో భాగస్వాములు కావడానికి పంచాయతీరాజ్ సంస్థలు ఒక వేదికగా పనిచేస్తాయి. వందల, వేల కి.మీ.ల దూరంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ భారత ప్రజలకు అందుబాటులో లేకపోవచ్చు. కానీ, స్థానిక స్వపరిపాలన సంస్థలు పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లడంలో కీలకపాత్రను పోషిస్తాయి. పరిపాలనలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను నెలకొల్పడానికి ఆలంబనగా పనిచేస్తాయి. పంచాయతీరాజ్ సంస్థల కోసం రాజ్యాంగంలో 40వ అధికరణాన్ని చేర్చడం అంటే ఒక వాస్తవిక దృక్పథాన్ని గౌరవించిన చర్యగా స్పష్టమవుతుంది.

భారత గ్రామీణ స్థానిక స్వపరిపాలన సంస్థలను లిటిల్ రిపబ్లిక్స్?గా చార్లెస్ మెట్?కాఫ్ వర్ణించాడు. ప్రాచీనకాలం నుంచే మన దేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు పనిచేసినట్లు మెగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో పేర్కొన్నాడు. గ్రామ పరిపాలన కోసం గ్రామణి అనే అధికారి ఉండే వారని కౌటిల్యుడి అర్థశాస్త్రం చెబుతున్నది. శుక్రాచార్యుడు తన నీతిశాస్త్రంలో గ్రామాల కామన్?వెల్త్ ఉన్నట్లుగా పేర్కొన్నాడు. మధ్యయుగాల్లో స్థానిక స్వపరిపాలన నిర్లక్ష్యానికి గురైంది. నిర్మాణాత్మక సంస్థలను ఏర్పాటు చేసి వాటి ద్వారా స్థానిక ప్రజల అవసరాలు తీర్చడానికి ఎలాంటి కృషి చేయలేదు. మొగలుల కాలంలో ఏర్పాటు చేసిన కొత్వాల్ వ్యవస్థ శిస్తు వసూలు, శాంతి భద్రతల పరిరక్షణపై తప్ప అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించలేదు. ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే పరిపాలన వికేంద్రీకరణ అవసరం అని పేర్కొనే బ్రిటీష్?వారు కూడా ప్రారంభంలో జిల్లా కలెక్టర్ పదవిని ఏర్పాటుచేసి శిస్తు వసూలుపైనే దృష్టి కేంద్రీకరించారు. స్థానిక సంస్థల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదు. 1870లో లార్డ్ మేయో కాలంలో ప్రవేశపెట్టిన తీర్మానం బ్రిటీష్ వారి దృక్పథంలో మార్పును



తెలియజేస్తుంది.

**మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ:** 1882లో లార్డ్ రిప్పన్ స్థానిక సంస్థల కోసం ప్రవేశపెట్టిన తీర్మానం మన దేశంలో స్థానిక స్వపరిపాలనకు మాగ్నాకార్టా వంటిదిగా పేర్కొన్నారు. అందువల్ల లార్డ్ రిప్పన్?ను భారతదేశ స్థానిక స్వపరిపాలన పితామహుడిగా అభివర్ణిస్తారు. రిప్పన్ నిర్ణయాత్మక, వ్యవస్థీకృతమైన మార్పులకు శ్రీకారం చుట్టాడు. లార్డ్ రిప్పన్ నమూనానే అనంతర కాలంలో మన దేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్మాణానికి బ్లూప్రింట్?గా పనిచేసింది. దేశం అంతటా స్థానిక బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్న రిప్పన్ స్థానిక సంస్థల్లో అధికారుల కంటే అనధికారులు ఎక్కువ ఉండాలని, వారంతా ప్రజాప్రతినిధులుగా ఉండాలని, వారిని ప్రజలే ఎన్నుకోవాలని ప్రతిపాదించారు.

**రాయల్ కమిషన్:** 1907లో బ్రిటీష్ ప్రభుత్వం నియమించిన రాయల్ కమిషన్ స్థానిక సంస్థలను అధ్యయనం చేసి వాటిని పటిష్టపర్చడంపై నివేదికను సమర్పించింది. 1909 చట్టంలో స్థానిక పాలనపై ప్రత్యేకంగా ఎలాంటి స్థిర ప్రతిపాదనలనూ చేయలేదు. చార్లెస్ హబ్? హౌజ్ నాయకత్వంలో ఈ కమిషన్ ముఖ్యమైన సూచనలు చేసింది. అవి.. స్థానిక సంస్థలన్నిటి పునరుద్ధరణ, పరిపాలన వికేంద్రీకరణ, జనాభా ఆధారంగా మున్సిపల్ సంస్థల ఏర్పాటు. అంశాల ఆచరణలో బ్రిటీష్ ప్రభుత్వం ఎలాంటి ప్రాధాన్యాన్ని ఇవ్వలేదు.

1918లో బ్రిటీష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం స్థానిక సంస్థలు పన్నులు విధించే అధికారాన్ని కల్పించాలని, స్థానిక సంస్థల అధిపతులను ప్రజలే ఎన్నుకోవాలని, వారికి తగిన అధికారాలను కల్పించాలని పేర్కొన్నది. 1919లో ప్రవేశపెట్టిన మాంటేగ్%-% ఛేమ్స్ ఫర్డ్ సంస్కరణల చట్టం దేశ పరిపాలన అధికారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య స్థూలంగా విభజించింది. 1919 కౌన్సిల్ చట్టాన్ని అనుసరించి స్థానిక స్వపరిపాలన రాష్ట్ర జాబితాలో ఉన్నది. అలాగే రాష్ట్ర పాలనాధికారులను రెండు జాబితాలుగా విభజించి భారతీయ మంత్రులకు అధికారాన్ని కల్పించిన ట్రాన్స్?ఫర్డ్ జాబితాలో స్వపరిపాలనను చేర్చారు. మొదటిసారి భారతీయులకు పరిపాలనపై అధికారం కల్పించడం వల్ల వారు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడంతో కొంత అభివృద్ధి జరిగిందని చెప్పొచ్చు.

రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి: భారత ప్రభుత్వ చట్టం%-%1935 రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి కల్పించింది. అందువల్ల మనవాళ్లు స్థానిక పరిపాలన సంస్థలను పటిష్టపరచడానికి కొంతమేర కృషి చేశారు. 1937లో రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగి ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం, రాష్ట్ర ప్రభుత్వాలు రాజీనామా చేయడంతో స్థానిక సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. 1947లో స్వాతంత్ర్యానంతరం దేశ పరిపాలనకు అవసరమైన రాజ్యాంగ రచన సందర్భంగా శ్రీమన్నారాయణ్ అగర్వాల్ రాజ్యాంగ పరిషత్?లో గ్రామస్థాయి మొదలుకుని దేశస్థాయి వరకు పంచాయతీ వ్యవస్థ ఏర్పాటు గురించి తెలిపే గాంధీ ప్లాన్?ను ప్రతిపాదించారు. రాజ్యాంగం నాలుగో భాగంలోని ఆదేశిక సూత్రాల్లో 40వ అధికరణం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థతో స్థానిక స్వపరిపాలనా సంస్థలను ఏర్పాటు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారు. ఏడో షెడ్యూల్ లోని ప్రభుత్వ అధికారుల జాబితాల్లో స్థానిక స్వపరిపాలన అనే అంశం రాష్ట్ర జాబితాలో ఉన్నది. స్థానిక స్వపరిపాలన ఆదేశిక సూత్రాల్లో ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టాయిష్టాలపై మాత్రమే ఈ అంశం ఆధారపడి ఉండేది.